# బేరం

ప్రతాప రవిశంకర్

బేరం మందకొడిగా వుంది. చలికాలం దగ్గిరపడుతున్న లక్షణాలు బాగానే కనపడుతున్నాయి. కొంచెం దూరంలో వున్న మైదానంలోని చెట్ల మీదనుంచి చల్లటిగాలి దూసుకుని వస్తున్నది.

ఎవరో వచ్చారు.

బడ్డీ కొట్టుముందు నిల్చున్న సామ్రాజ్యం కళ్ళు తుడుచుకుంటూ ఆ మనిషిని చూసింది. ఇంకా కన్నీటి పొరలు బావిలో నీటి వూటలా తన్నుకొస్తూ చూపుకు అడ్డుపడుతూనే వున్నాయి.

మరింత పరీక్షగా చూస్తే ఆ వచ్చిన మనిషి



మనుషులు ప్లేట్లలో ఏవో తింటూ కనిపించారు.

సంచార అల్పాహార బండీ దగ్గర మనుషులు గారెలు తినటంలో మునిగిపోయి మౌన వ్రతం పాటిస్తున్నారు.

గారెల బండీ వాడికి బేరం బాగానే వుందను కుంది సామ్రాజ్యం.

నల్లగా దిమ్మిసా దుక్కలా వున్న బండీవాడి పెళ్ళాం తిన్నవాళ్ళ దగ్గర నవ్వుతూ డబ్బులు వసూలు చేసుకుంటున్నది.

మూడు కుక్కలు బండీ పక్కన కిందపడిన ఆకుల కోసం కొట్లాడుకుంటున్నాయి.

"ఏమయ్యోయ్...ఏదీ అప్పడే నిద్దరా?"

ఆ మాటతో తల తిప్పి చూసింది సామ్రాజ్యం.

నిక్కరు, బనీనుతో తలకు గుడ్డ చుట్టుకున్న మనిషి బడ్డీ కొట్టు పక్కనే కుంటి చెక్క కుర్చీలో కూర్చుని నిద్రపోతున్నట్టున్న సామ్రాజ్యం మొగుడు వీరస్వామితో అంటున్నాడు.

"ఏం గావాల?" అడిగింది ఆమె.

వాడిపేరు నరసింహం. అక్కడికి దగ్గిరలో వున్న పత్తి మిల్లులో కూలీగా పనిచేస్తున్నాడు.

"చుట్టలున్నాయా?"

"ఊ"

"ఒకటియ్యి"

సామ్రాజ్యం ఇచ్చిన చుట్టను అందుకుంటూ "ఏందీ...యేడ్చినట్టు కళ్లట్టా వాసిపోయినాయ్? ఏమయ్యిందేంటే?" అన్నాడు.

"డబ్బులియ్యి" అన్నది సామ్రాజ్యం.

నవ్వుతూ "తెలిసిందిలే. నాగేంద్రం యాడుందో తెలీదనేగా నీ దిగులంతా" అన్నాడు మళ్ళీ తనే.

మనసులో ముల్లు మరింత లోతుగా దిగబడిన [illegible]పించింది సామ్రాజ్యానికి.

"మీ అవిటి మావ, ఆ లేసిపోయిన కూతురూ నిన్ను సంపుకు తింటున్నారు" అన్నాడు సింహా చలం చుట్టను పట్టుకుని.

"ఎల్లు...ఎల్లెల్లు" పూడుకుపోయిన గొంతుతో




◆ నగం ◆

పేషంటుతో అన్నాడో డాక్టర్,

"మీ అమ్మాయి పెళ్ళి చేసేస్తే మీ జబ్బు నగం తగ్గిపోయినట్లే"

"అయితే అమ్మాయికి రెండో పెళ్ళి చేస్తే పూర్తిగా నా జబ్బు తగ్గుతుందా డాక్టర్".

— [illegible]

అన్నది సామ్రాజ్యం వస్తున్న యేడుపును దిగ మింగుకుంటూ. వాడి మాటలు వినటం ఇష్టం లేనట్టు.

"తర్వాత నిద్దరోదువుగాని నువ్వన్నా సెప్పు మావా. అత్తను యాడనొద్దని" అంటూ వెళ్ళిపోయాడు సింహాచలం.

గుడ్డమీద పడిన నిప్పురవ్వ చేసిన రంధ్రం క్షణ క్షణా నికీ వెడల్పయినట్టు సామ్రాజ్యం గుండెలో గాయం ఒక్కసారిగా బాగా పెద్దదయిపోయింది. ఇక తట్టుకోలేక కొట్లోనే కూలబడి చిన్నగా యేడ్చింది.

తన బతుకును తల్చుకున్న కొద్దీ ఆమె మనసు మరింత బాధతో విలవిల్లాడింది.

తనకెందుకీ శిక్ష? అనుకుంది.

పెరుగుతున్న వయసుతోపాటు సామ్రాజ్యం కూడా వయసుకు తగ్గ కలలు కన్నది. ఆమె కలలతో, వూహాలతో, కోరికలతో సంబంధం లేకుండానే మిల్లులో ముఠా కూలీగా పనిచేసే ఆమె తండ్రి తనంత ఉద్యోగస్తుడినే సామ్రాజ్యానికి కట్టబెట్టి చేతులు దులుపుకున్నాడు.

సామ్రాజ్యం మొగుడెంతటి మగాడు? వచ్చిన డబ్బులన్నింటినీ తాగుడికీ, పేకాటకీ తప్ప పెళ్ళానికి పైసా కూడా ఖర్చు పెట్టనని ఒట్టు పెట్టుకున్న

నిజాయితీపరుడు. సామ్రాజ్యం పెళ్ళయిన నాలుగే ళ్ళకు ఆ తాగుడుతోనే చచ్చేవరకూ ఆ మాటమీదే వున్నాడు. పోతూ సామ్రాజ్యం కడుపున నాగేం ద్రాన్ని వేసి తనూ మగాడినేనని లోకానికి చాటి మరీపోయాడు.

ఆ రోజు మొగుడు పోయినందుకు సామ్రాజ్యం ఏడవలేదు. అయిదోతనం పోయినందుకు గుండె లవిసేలా యేడ్చింది. తర్వాత భూమ్మీద పడిన నాగేంద్రం బోసి నవ్వును చూసి తనూ మళ్ళీ నవ్వడం నేర్చుకున్నది.

తండ్రి చావటానికి ఆర్నెల్లు ముందు ఇద్దరు పెళ్ళాలు పోయిన వీరస్వామిని పెళ్ళికొడుకంటూ తీసుకువచ్చి సామ్రాజ్యం ముందు కూర్చోపె ట్టాడు. ఆ పెళ్ళి కొడుకు ఫలానా వూళ్ళో ట్రంకు రోడ్డుకు పక్కన వున్న బడ్డీ కొట్టుకు యజమా నని చెప్పాడు. సామ్రాజ్యం అదృష్టం యేమిటంటే వీరాస్వామికి పిల్లలు లేరు. ఆపైన నాలుగు రోజు లకే సామ్రాజ్యం, వీరాస్వామి పెళ్ళామయ్యింది.

కొన్నేళ్ళకు వీరస్వామికి పక్షవాతం వచ్చింది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. ఎదిగిన నాగేంద్రం, కాలూ చెయ్యీ పడిపోయిన మొగుడూ సామ్రాజ్యం గుండెలమీద కుంపటిలా తయార య్యారు.

"అవిటోడివల్ల ఏంటి సుకం? నీ మొగుడికి ఏ మందో మాకో పెట్టరాదూ?" అని కొంత మంది సామ్రాజ్యానికి సలహా యిచ్చారు.

కానీ ఆ పని చెయ్యటానికి సామ్రాజ్యం మన సంగీకరించలేదు. ఒకసారి అయిదోతనం పోగొట్టు కుంది. తిరిగి వీరాస్వామివల్ల దాన్ని పొందింది. తన నుదుట కుంకుమకు కారకుడయిన మొగుడ్ని పోగొట్టుకుంటుందా?

ఎవరో ఒకర్ని చూసి నాగేంద్రం పెళ్ళి చెయ్యా లని సామ్రాజ్యం అనుకుంటున్నప్పడే ఆమె గుండెల మీద గట్టి దెబ్బనే కొట్టి నాగేంద్రం పంజాబు హోటలు దగ్గర అప్పడప్పడు ఆగే లారీ డ్రయివర్‌తో లేచిపోయింది. ఆ రోజు సామ్రాజ్యం కుమిలిపో

● సామాన్య మానవునికి మాటలు మాత్రమే వినిపించే చోట కవికి పాటలు వినిపిస్తాయి. సామాన్య మానవునికి కాలి బాటలు మాత్రమే కనిపించే చోట కవికి పూలతోటలు కనిపిస్తాయి. కవి దృష్టి దివ్య దృష్టి!

***

● జీవితంలోని మెరక పల్లాలనూ, తీపి చేదు [illegible]వెలుగు నీడలను అర్థం చేసుకున్న వ్యక్తికి [illegible] జీవితంలోని బాధలు బాధలుగా తట్టవు. ప్రతి బాధా ఒక బోధ మాత్రమే అవుతుంది.


***

● మానవుని ఆత్మకు మనసు ప్రతిబింబం. మనసుకు ముఖాకృతి ప్రతిబింబం. అందుకనే సామాన్యంగా ముఖంగా చూడగానే అంత రాత్మ తేజం తెలిసిపోతుంది.

చదం అభ్యాసమైతే అది నశించదు కనుక దుఃఖం అనేది వుండదు.

(శ్రీ సంజీవదేవ్ లేఖల నుంచి)

సేకరణ: 'స్నేహసుధ' పుష్పరాజ్, ఏలూరు



సామ్రాజ్యానికి బాగా తెలిసినవాడే.

"బీడీ కట్టివ్వు" అన్నాడు.

డబ్బులు తీసుకుని బీడీకట్టిచ్చింది సామ్రాజ్యం. ఆ మనిషి వెళ్ళిపోకుండా కట్టలోనించి ఓ బీడీ తీసి వెలిగించుకుని పొగను సామ్రాజ్యం మీదుగా బడ్డీకొట్టులోకి వదిలి వెళ్ళిపోయాడు.

దీపాలు ఇంకా వెలగలేదు.

ఎందుకనో ఆ రోజు అప్పుడే మసక చీకట్లు కమ్ముకొస్తున్నాయి. సాయంత్రం ఆరుగంటలు కావటానికి ఇంకా సమయం వుంది.

కొంచెం దూరంలో వున్న ట్రంకు రోడ్డుమీద భారీ లోడుతో రెండు లారీలు వెళ్ళిపోయాయి వేగంగా.

సామ్రాజ్యం బడ్డీకొట్టు ఆ ట్రంకురోడ్డుకు చాలా తక్కువ దూరంలోనే వుంది. ఆ ప్రాంతంలోని పాకల్లో మనుషులకు సామ్రాజ్యం బడ్డీకొట్టు ఒక సూపర్ బజార్‌లాంటిది. ఆ చిన్న కొట్లోనే వాళ్ళకి అవసరమైన సరుకులన్నింటినీఅమ్ముతుంది ఆమె. అయితే ఆ బడ్డీ కొట్టుకు ఓనరయిన సామ్రాజ్యం అంటే వాళ్ళెవరికీ గౌరవం గానీ, అభిమానంగానీ లేవు. మగాళ్ళందరికీ సామ్రాజ్యం ఆడతనం మీద ఆశ, ఆడవాళ్ళందరికీ సామ్రాజ్యం అరువు పెట్టనితనం మీద కోపం మాత్రమే వున్నాయి.

"పావలా సింతపండు"

ఉలిక్కిపడింది సామ్రాజ్యం. ఏమిటో కళ్ళు తుడుచుకుంది. ఆ వచ్చిన పిల్ల దూరంగా మైదానం పక్కనవుండే పాకల్లోదే.

"పావలాకు రాదు" చిన్నగా అన్నది సామ్రాజ్యం.

"మా యమ్మ పావలాయే ఇచ్చింది"

ఏమనుకుందో ఏమో "సర్లే ఇవ్వు" అని పావలా తీసుకుని చింతపండు సుద్దను ఆ పిల్ల చేతిలో పెట్టింది.

"చెనగ పొప్పు పెట్టవా?" చెయ్యి జాపింది ఆ పిల్ల.

"పోవే... పో..." కసురుకుంది సామ్రాజ్యం.

పాకలవైపు పరుగుదీసింది ఆ పిల్ల.

**• బెటర్ ఛాయిస్ •**

భార్య: అదేంటండీ! మనమ్మాయికి ఆ కళ్ళ డాక్టరే బావున్నాడు కదా! మరి ఆ పళ్ళ డాక్టర్‌ని సెలెక్ట్ చేశారేమిటి?

భర్త: ఓసి పిచ్చిమొద్దూ, మనిషికి కళ్ళు రెండే వుంటాయి. పళ్ళు 32 వుంటాయి. కనుక పళ్ళ డాక్టర్‌కే కేసులెక్కువ.

— దివ్వెల రోహిణి

చీకటి సామ్రాజ్యం మనసులోని భయంలాగే నెమ్మదిగా అంతటా పరుచుకుంటున్నది. క్రమంగా దీపాలు వెలుగుతున్నాయి.

ట్రంకురోడ్డు పక్కనే వున్న పంజాబువాడి నులక మంచాల హోటల్లో సందడి మొదలయ్యింది. కత్తెర పాకలో వున్ననులక మంచాలన్నింటినీ బయటకు తెచ్చి వాలుస్తున్నాడు ఓ మధ్య వయస్కుడైన సిక్కు.

బేరం ఇంకా మందకొడిగానే వుంది.

'ఇట్టా వుంటే కావల్సిన డబ్బులు ఎప్పుడు పోగయ్యేను?' సామ్రాజ్యం మనసును దిగులు చుట్టుకుంది

ఆలోచిస్తున్న కొద్దీ ఆమె కళ్ళునీళ్ళతో నిండిపోయాయి. ఎక్కువగా తుడుచుకోవడంతో కళ్ళు, ముక్కు మంటపుడుతున్నాయి. దుఃఖంతో, ఆవేదనతో గుండె బరువెక్కింది.

నిట్టూర్చింది ఆమె భారంగా

నిలబడే ఓపికలేక బడ్డీకొట్లో బెల్లం చేటను పక్కకు జరిపి ముడుచుకుని కూర్చుంది. కూర్చున్న తరువాతగానీ గమనించలేదు సామ్రాజ్యం కొట్లో చీకటిగా వుందని.

మళ్ళీ లేచి మసకబారిన లాంతరును వెలిగించి వల్లగా తువ్వపట్టిన ఆవాల డబ్బా మీద పెట్టింది.

లాంతరు వెలుతుర్లో బడ్డీకొట్టు ముందు వేళ్ళాడదీసిన వక్కపొడి పొట్లాలు, మసాలా దినుసుల పొట్లాలూ తోరణాల్లా వున్నాయి.

దీపం వెలిగించిన తరువాత సామ్రాజ్యం బడ్డీ కొట్టుకు కొంచెం బేరం పెరిగింది. ఒక్కసారి నలుగురు మనుషులు చేతిలో సంచీలు పట్టుకుని వచ్చారు.

గుండెను తొలిచి వేస్తున్న బాధను, భయాన్ని కొంచెం పక్కకు జరిపి బేరంలో లీనమయ్యింది.

"ఏందీ ఈసామి కూసునే నిద్దరోతున్నాడు?"

అడిగాడు ఆ వచ్చిన నలుగుర్లో ఓ మనిషి సామ్రాజ్యాన్ని ఆమె మొగుడి గురించి.

ఆ మాటను సామ్రాజ్యం పట్టించుకోలేదు. దీక్షగా త్రాసులో పప్పులను తూకం వేస్తోంది.

వచ్చిన బేరగాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్నారు.

ట్రంకురోడ్డు మీద సందడి బాగా పెరిగింది. ఎక్కడినించో గారెలూ, బజ్జీలూ వండే నాలుగు చక్రాల బండీ వచ్చి సామ్రాజ్యం బడ్డీకొట్టుకు కొంచెం దూరంలో ఆగివుంది. ఆ బండిలో నూనె కళాయి కిందినించి కొరివి దయ్యాల్లా మంటలు నృత్యం చేస్తూ పైకి లేస్తున్నాయి. యమలోకంలో పాపులను నూనె కళాయిలో వేసి కింద మంట పెట్టే యమభటుడిలా, గారెలను వేయించటంలో నిమగ్నమయి వున్నాడు సంచార గారెల బండీవాడు.

అప్పటికే గారెలను తింటానికి బండీ చుట్టూ నిలబడి నూనెలో పడి గిలగిలా కొట్టుకుంటున్నట్టు మోత పెడుతున్న గారెలను ఆశగా, అసహనంగా చూస్తున్నారు కొనుగోలు దారులు.

పక్కనే వున్న సోడాబండీ వాడు గారెలు తిన్నాక సోడాల కోసం వచ్చే మనుషుల కోసం ఎదురు చూస్తున్నాడు.

సామ్రాజ్యం కొట్టుకు వచ్చిన నలుగురూ వెళ్ళిపోయారు.

బేరం మళ్ళీ ఆగిపోయింది.

మళ్ళీ సామ్రాజ్యాన్ని దిగులు గట్టిగా చుట్టుకుపోయింది.

డబ్బులు ఎంతున్నాయి? సరిపోతాయా?


ఏడుస్తూనే గల్లా పెట్టె సొరుగులాగింది.

ఆవాల డబ్బా మీదనించి లాంతరును తీసి గల్లా దగ్గిరగా పెట్టి లోపలవున్న డబ్బులను లెక్క పెట్టింది. పాట్టు చిల్లరతో కలిపి రెండొందలు కూడా లేవు. వాటివైపే చూస్తూ అట్లాగే వుండిపోయింది కొంచెం సేపు.

చాలవు. ఇంకో రెండొందలయినా కావాలి. లేకపోతే పని జరగదు. పొద్దు పోతున్నకొద్దీ రెండొందల బేరం వుంటుందా?

నీరసంగా గల్లా సొరుగుమూసి లాంతరును ఆవాల డబ్బా మీద పెట్టింది.

ఎదురుగా చూస్తే పంజాబు హోటలు ముందు ఆగిన రెండు లారీలు అందులోనించి దిగిన



**అలాగే...!**

మీకు పాటలొచ్చా?"

అడిగాడు గోవిందం పెళ్లి చూపుల్లో

"అబ్బే రావండి ఏవో బాత్‌రూం సాంగ్స్ తప్ప"

"ఓహో అయితే.. అలాగే వినిపించండి!"

—భూక్యా గోపీనాయక్



**సంతోషం**

"ఏమిటండీ, ఇవ్వాళ ఇంత సంతోషంగా వున్నారు! లేచిపోయిన మీ అమ్మాయి దొరికిందా?" అడిగింది అప్పులమ్మ!

"కాదు... రాత్రి మా పక్కవాళ్ళ ఇంట్లో దొంగలు పడ్డారు" సంతోషంగా చెప్పింది ఆనందమ్మ.

— పి. కృష్ణమూర్తి, కొత్తగూడెం

యింది. వీరాస్వామి పెళ్ళాన్ని ఓదార్చాడు. ఇప్పటికీ వాగేంద్రం ఆచూకీ తెలియలేదు.

తన కూతుర్ని ఇప్పుడెక్కడుంది?

ఏడుస్తోంది సామ్రాజ్యం.

ఎవరో ఒకామె వంటినిండా పమిటను చుట్టుకుని చేతిలో తాడు కట్టిన సీసాతో వచ్చింది.

"రూపాయి కొబ్బరిమానె పొయ్యి" అన్నది సీసా అందిస్తూ.

కళ్ళు తుడుచుకుని సీసా అందుకుంది.

"ఏందమ్మా దుప్పటన్నా కప్పలేదు ఆయనట్టా నిద్దరోతుంటే, సలిగాలితోలడంలా" అన్నదామె.

"దుప్పట్లేదు. సీసా ఇంద"

డబ్బులిచ్చి వీరాస్వామిని చూస్తూ "కూకునే నిద్దరోతున్నాడే మారాజు" అనుకుంటూ వెళ్ళిపోయిందామె.

గారెల బండీ దగ్గిర జనం బాగానే పలచబడ్డారు. చలిగాలి పెరుగుతున్నకొద్దీ జనం గారెలు పొట్లాలు కట్టించుకుని ఇళ్ళకు పరుగు తీస్తున్నారు. గారెల బండీవాడు పొద్దుపోతోందని కొడుకు రాగానే వాడితో పెళ్ళాన్ని ఇంటికి పంపించి వేశాడు.

కళాయిలో నూనె నిశ్చలంగా వుంది. పొయ్యి ఎప్పుడో ఆరిపోయింది. బొచ్చెలో గారెలు తక్కువగానే వున్నాయి. ఆ కసినీ అమ్ముడవుతే వాడు బండీ నెట్టుకుంటూ వెళ్ళిపోతాడు.

వాడికీ బేరం మందకొడిగానే వుంది.

సామ్రాజ్యం కొట్లో గూడా బేరం లేదు.

లాంతరు వెలుతురు కుర్చీలో కూర్చున్న వీరాస్వామి మీదగా రోడ్డు మీదకు పడుతోంది.

చలిలో వణికిపోతున్నవాడిలా కుర్చీలో కూర్చున్నాడు వీరాస్వామి ముడుచుకుని.

సోడా బండీవాడు అంతకుముందే వెళ్లిపోయాడు. గారెల బండీవాడు అమ్మకం డబ్బులు లెక్కవేసుకుంటున్నాడు. అలా లెక్కవేస్తున్నవాడల్లా ఒక్కసారిగా ఆగిపోయి సామ్రాజ్యం కొట్టువేపు చూశాడు.

వీరాస్వామి కుర్చీమీదకు వంగి సన్నగా ఏడుస్తోంది సామ్రాజ్యం. ఏడుస్తున్నప్పుడు ఆమెవీపు ఎగిరెగిరి పడుతోంది.

డబ్బులు జేబులో పెట్టుకొని సామ్రాజ్యం దగ్గిరకు వచ్చాడు.

"సామ్రాజ్యం, సామ్రాజ్యం" పిల్చాడు, ఆమె తలెత్తింది. సామ్రాజ్యం మొహమంతా వాచిపోయింది.

"ఏ మయ్యింది?"


ఆమె మాట్లాడలేదు,

కొంచెం పరీక్షగా వీరాస్వామిని చూసి "పోయాడుగా ఇప్పుడేనా?" అన్నాడు వాడు ఆశ్చర్యంగా.

"లేదు మద్దాన్నం"

"అవ్వునా? అప్పటినించీ ఎవరితో చెప్పలేదేం?"

సామ్రాజ్యం మళ్లీ యేడుస్తోంది.




త్వరలో కొత్త సీరియల్ ప్రారంభం

"శవాన్ని పక్కనపెట్టుకుని ఇప్పటిదాకా తగలెయ్యకుండా కూర్చున్నావా? ఎవరురావాలి? కూతురెక్కడుందో తెలీదుగా? " మళ్లీ అన్నాడు.

అప్పటికి సామ్రాజ్యం నోరు పెగుల్చుకుంది.

"తగలెయ్యటానికి సరిపోయే డబ్బుల్లేవు. వాలు గొందలయినా కావాలి. బేరం గూడ సరిలేదు. రొండొందలే వున్నాయి. అందుకే బేరంకోసం ఈ శవాన్ని పక్కన పెట్టుకున్నాను యాడవాలనివున్నా, ఉంకో రొండొందలు మవ్విత్తే రొండ్రోజుల్లో బేరం వచ్చాక బాకీ తీరుత్తాను" అన్నది.

"రెండొందలా?" నసిగాడు.

"రొండొందలే, నాకదువుక్కాదుగా, శవాన్ని తగలెయ్యటానికి. నీకు పుణ్యం వుంటుంది." అన్నది యేడుస్తూనే.

"రెండొందలు ఇవ్వగల్ను అప్పుగా కాదు కానీ, ముందుగా నీకోమాట చెప్పాలి"

ఏమిటన్నట్టు చూసింది సామ్రాజ్యం.

"నీ మీద నాకు మనసుంది. నీ కూతురు నిన్నొదిలిపోయింది. నీ అవిటి మొగుడు గాల్లో కలిసిపోయాడు. ఇప్పుడు నువ్వు ఒంటరి దానివి. తోడులేకుండా ఈ లోకంలో బతకలేవని నీకూ తెలును, నువ్వు నా దానివిగా వుంటావంటే నీకు పై యెత్తున వేసుంటాను. సరేనా? " అన్నాడు వాడు.

సామ్రాజ్యం లాంతరు వెలుతురులో ఆ గారెల బండీవాడి కళ్లలోకి చూసింది. వాడికళ్లనిండా ఆశ, కోరిక మాత్రమే ఆమెకు కనిపించాయి. తన స్థితిమీద జాలిమాత్రం కనపడలేదు.

ఆ తర్వాత మొగుడి శవాన్ని చూసింది.

ధ్యానంలో వున్నమునిలాగా కట్టెలకోసం ఎదురుచూస్తున్న వీరాస్వామి కనిపించాడు. కుంటికుర్చీలో నీలుక్కుని ఒదిగిపోయి. ఒక్క నిమిషం తర్వాత "సరే రొండొందలూ ఇవ్వు" అన్నది సామ్రాజ్యం ముంచుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ.

వాడి మొహం ఆశ తీరుతున్న కాంతితో నిండిపోయింది.

జేబులో చెయ్యిపెట్టి డబ్బు బయటకు తీశాడు.

ఇక మొగుడిని తగలెయ్యటానికి అవసరమైన బేరంతో పనిలేదు కాబట్టి అప్పటికి తీరిక దొరికిన సామ్రాజ్యం మొగుడి శవం మీదపడి తనివితీరా, గుండెలో బాధతీరిపోయేలా యేడుస్తోంది.

డబ్బు లెక్కపెడుతూనే 'ఇవాళ బేరం బాగానే వుంది' అనుకుంటున్నాడు గారెల బండీ వాడు.